COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 12 జనవరి, 2023.

## రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను పెంపును తక్షణం ఉపసంహరించుకోవాలి

**– సిపిఐ(యం) డిమాండ్**

రాష్ట్రంలో సరకు, ప్రయాణికుల రవాణా వాహనాలపై మోపిన 30% త్రైమాసిక పన్నును తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన డీజిల్ ధరలు పెరగడం, కరోనాతో కోలుకోలేని దెబ్బతినడం వలన రవాణా రంగం కుదేలయింది. ప్రతి సంవత్సరం టోల్‌గేట్ల రేట్లు 15% పెంచుతున్నారు. కిస్తీలు కట్టలేక, కిరాయిలు రాక, వాహనాలు మెయింటెనెన్స్ పెరిగి లారీ ఓనర్లు దివాళా తీసే స్థితిలో ఉన్నారు. జివో నం.21తో రాష్ట్రంలో చలానాలు, జరిమానాలు 3 రెట్లు పెరిగాయి. గ్రీన్ ట్యాక్స్ పేరుతో గతేడాది పెంచిన పన్ను భారానికి వ్యతిరేకంగా యజమానులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. గ్రీన్‌ట్యాక్స్‌ను తగ్గించకపోగా ఇప్పుడు త్రైమాసిక పన్నును 30% పెంచడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లే. దీనివల్ల పరోక్షంగా రు.200 కోట్ల భారం ప్రజలు/వినియోగదారులపై పడుతుంది.

ట్రావెల్స్ బస్సులకు సీటుకు రు.250 పెంచడమంటే ప్రయాణికులపై భారం వేయడమే. ప్రక్కనున్న రాష్ట్రాలు కోవిడ్ సమయంలో త్రైమాసిక పన్నులకు రాయితీలిస్తే మన రాష్ట్రంలో పన్నులు పెంపుదల చేయడం గర్హనీయం. గ్రీన్ ట్యాక్స్ తగ్గించాలని, త్రైమాసిక పన్ను పెంపుదల ప్రతిపాదనలపై లారీ యజమానుల సంఘం ఆందోళన చేస్తున్నది. సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది.

రవాణా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నప్పటి నుండి ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు విన్నపాలు చేసినా ఫలితం లేదు. రవాణా రంగంపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ఈ రంగాన్ని కాపాడుకోవడం రాష్ట్ర శ్రేయస్సుకు అవసరం అని సిపిఐ(యం) భావిస్తున్నది.

రవాణా వాహనాలపై పన్నులు పెంచడమంటే అంతిమంగా ప్రజలపై భారం వేయడమే. డీజిల్, పెట్రోలు ధరలు పెరగడంతో నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ఇప్పటికే ప్రజలు సతమతమవుతున్నారు. ఈ ట్యాక్స్ పెంపు మరింత భారం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆసరా, తోడు అంటూ మరోవైపు పన్నులు, ధరలు పెంచడం ప్రజలను దగా చేయడమే. కాబట్టి ప్రభుత్వం తక్షణమే పెంపుదల చేయనున్న త్రైమాసిక రవాణా పన్ను నోటిఫికేషన్‌ను ఉపసంహరించాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి